క్లుప్తంగా

సీఎం జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు



చింతపల్లిలో సీఎం జగన్‌కు శుభాకాంక్షలు చెబుతున్న అనంతబాబు, పాపారాయుడు

కపిలేశ్వరపురం (మండపేట): సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు గురువారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి పర్యటనకు వచ్చిన సీఎం జగన్‌ను కలిసి ఉదయ్‌భాస్కర్, పాపారాయుడు శుభాకాంక్షలు చెప్పారు

చేనేత విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కుడకా



కుడకా వెంకటేశ్వరరావు

కపిలేశ్వరపురం: వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామానికి చెందిన కుడకా వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు తనకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్టు ఆయన తెలిపారు. అంగరలోని శ్రీగణపతి చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు పలుమార్లు పనిచేశారు. తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ గెలుపునకు కృషి చేస్తానన్నారు. కాగా అంగరలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేశ్వరరావును గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, చేనేత సంఘ నాయకులు సత్కరించారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్స్ అందజేస్తున్న పద్మావతి, సుబ్బారెడ్డి

రాయవరం: పసలపూడి జెడ్పీ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. డిజిటల్ విద్యలో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం నూలు ఆదినారాయణ ఆధ్వర్యంలో ట్యాబ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్స్ పంపిణీని గతేడాది 8వ తరగతి విద్యార్థులకు తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం అందజేయగా, రెండో ఏడాది కూడా 8వ తరగతి విద్యార్థులకు అందజేస్తున్నారు. ట్యాబ్స్‌ను సర్పంచ్ కడలి పద్మావతి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి, వార్డు సభ్యుడు మల్లిడి రామారెడ్డి అందజేశారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

కాజులూరు: గొల్లపాలెం 333/11 కేవీ విద్యుత్ స్టేషన్ పరిధిలోని కాజులూరు, తాళ్లరేవు మండలాల్లోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ కాకినాడ డీఈ జి.ప్రసాద్ తెలిపారు. గురువారం గొల్లపాలెం మెయిన్ సబ్‌స్టేషన్ ఏఈ ఎం.సూర్యనారయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్, విద్యుత్ లైన్ల మరమ్మతులు, ట్రీ కటింగ్ పనుల్లో భాగంగా ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ తాళ్లరేవు మండలం ఇంజరం సబ్‌స్టేషన్ పరిధిలోని ఇంజరం, కోలంక, నామవానిపాలెం, చలివేంద్రపాడు, పొలమూరుపాడు, ఉప్పుమిల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. ప్రజలు సహకరించాలన్నారు.

బాలికలు విద్యను ఆయుధంగా చేసుకోవాలి

కొత్తపేట: బాలికలు విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత భవిష్యత్ పొందడం ద్వారా అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక డిగ్రీ కళాశాలలో బాలికలకు లింగ వివక్షతపై అవగాహన సదస్సు, ఫిలిం షో నిర్వహించారు. నేషనల్ జెండర్ క్యాంపెయిన్‌లో భాగంగా కళాశాల విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మహిళా సాధికార విభాగం కన్వీనర్ సీహెచ్ నాగరాణి అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.రమాదేవి, అధ్యాపకులు, విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

రావులపాలెంలో..

రావులపాలెం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ జి.సోనీ ఆధ్వర్యంలో మహిళ విద్యపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రత్యేక అతిథులు జెడ్పీ బాలుర హైస్కూల్ ఉపాధ్యాయులు ఎ.ఉమాకాంతం, కె.రామలక్ష్మి మాట్లాడుతూ మహిళల చదువు సంస్కారం సమాజానికి ఎంతో అవసరమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బి.సత్యమూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మండపేట ఆస్పత్రిలో పండ్లు పంచుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, దుర్గారాణి, పట్టాభి



ఏడిదలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్



రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న బోస్ తనయుడు సూర్యప్రకాశ్ తదితరులు



కె.గంగవరం బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

సంక్షేమ సారథి జగన్

- ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు
- క్షేత్ర స్థాయిలో సేవా కార్యక్రమాలు



మండపేట పట్టణంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కపిలేశ్వరపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండపేట పట్టణం, రూరల్ మండలంలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండపేట రాజారత్నం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కేక్ కట్ చేసి, సంబరాలు ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, పార్టీ నాయకులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ, రూరల్ మండలాల కన్వీనర్లు ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లా వీరబాబు, కౌన్సిలర్లు, నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ సంక్షేమ పాలనకు ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. ఏడిదలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీటీసీ కురుపూడి భవాని, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, అధ్యక్షుడు పలివెల సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ రామశెట్టి శ్రీహరిబాబు, నాయకులు కుడుపూడి రాంబాబు, వల్లూరి రామకృష్ణ, మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమన్నారు. ఏడిద, ఏడిద సావరంలలో జెడ్పీటీసీ కరుపూడి భవాని ఆధ్వర్యంలో 100 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కేశవరంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పంచారు. ఉండమట్ల తాతాజీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ద్వారపూడి, మెర్నిపాడు, జెడ్.మేడపాడు, అర్తమూరు, ఇప్పనపాడు, మారేడుబాక, పాలతోడు, తాపేశ్వరం, వెలగతోడు గ్రామాల్లో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కపిలేశ్వరపురం మండలంలో..

కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్‌లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంగర, తాతపూడి, వెదురుమూడి, పడమర ఖండ్రిక, వల్లూరు, నేలటూరు, నిసడన మెట్ట, వడ్లమూరు, అచ్యుతాపురం, కాలేరు, నల్లూరు, టేకి, మాచర, కోరుమిల్లి, వాకతిప్ప, కేదారిలంక, వీధివారిలంక గ్రామాల్లో జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, సర్పంచ్‌ల సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు వీధి వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు వాసా కోటేశ్వరరావు, నాయకులు కట్టా మురళి, అరదాని శ్రీదేవి, ఎం.శివకుమార్, పసలపూడి శ్రీనివాస్, నక్కా సింహాచలం, పలివెల మధు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వి.సావరంలో జగన్ జన్మదిన వేడుకలు

రాయవరం: మండలంలోని వి.సావరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కాకి కృష్ణవేణి, ఉప సర్పంచ్ వెలగల సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ మేడిశెట్టి నాగమణి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ సిరికి కృష్ణారావు.. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాకి కోటేశ్వరరావు, పంపన గోవిందు, గంటి వీర్రాజు, మండ హరినాథరెడ్డి, గొర్రిపాటి ముత్యాలు, వాసంశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

రామచంద్రపురం: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి 1998 బ్యాచ్‌కి చెందిన ఎంటీఎస్ ఉపాధ్యాయులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. 23వ వార్డు కౌన్సిలర్ సాయి ప్రసాద్ వాడ్రేవు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంటూరు గ్రామ సర్పంచ్ వి. వెంకట్‌రావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

రామచంద్రపురం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి మంత్రి వేణు కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. మంత్రి వేణు మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో పేదలను ఆదుకునేందుకు జన్మించిన కారణజన్ముడిగా తాను భావిస్తానన్నారు. పేదలను ఎప్పుడూ పేదలుగానే చూడాలని చూసే రాజకీయాల మధ్య పేదలను పేదరికం నుంచి దూరం చేసేందుకు కంకణం కట్టుకుని నవరత్నాల పథకాలతో ఆదుకుంటున్నారన్నారు. ఆరోగ్యశ్రీని ద్వారా రూ.25 లక్షల వరకు ప్రజలకు వైద్యం చేయించే గొప్ప నిర్ణయం మనసున్న వ్యక్తిగా ఆయన తీసుకుని అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవింద రాజు, నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు నరాల ఏడుకొండలు, జెడ్పీటీసీలు వనుము వెంకటసుబ్బారావు, మేర్నీడి వెంకటేశ్వరరావు, ఒబిలినేని శ్రీవరలక్ష్మి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాతపూడి ప్రసన్న విజయకుమార్, ఎంపీపీలు అంబటి భవాని, పంపన నాగమణి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఏపీఐడీసీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ తనయుడు సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో పట్టణంలో కేక్ కట్ చేసి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.

ఒక సువర్ణాధ్యాయం

కాజులూరు: సీఎం జగన్ పాలన ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుందని వైఎస్సార్‌సీపీ మండల మహిళా విభాగనేత, బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేకులు కట్ చేసి స్వీట్లు పంచారు. మండలంలోని జగన్నాథగిరి, ఒంటితాడి, మంజేరు, కుయ్యేరు, తర్లంపూడి తదితర గ్రామాలలో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మండల సర్పంచ్‌ల సమాఖ్య మాజీ అధ్యక్షుడు కొతాని గణేశ్వరరావు, గొల్లపాలెం గ్రామ ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరిదేవి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోతురాజు బాబురావు, సువ్వారి గోవిందు పలువురు కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కె.గంగవరంలో..

కె.గంగవరం: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ పంపన నాగమణి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. బస్టాండ్ సెంటర్ వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ చేశారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేల వద్ద పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టికూటి రాజశేఖర్, బీసీ నాయకులు పంపన సుబ్బారావు, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు బత్తుల అప్పారావు, మండల పరిషత్ విప్ కొప్పిశెట్టి లక్ష్మణ్, ఎంపీటీసీలు పిల్లి దుర్గాప్రసాద్, మండల సచివాలయాల కన్వీనర్ తోకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కపిలేశ్వరపురంలో కేక్ కట్ చేస్తున్న అభిమానులు



వి.సావరంలో కేక్ కట్ చేస్తున్న అభిమానులు



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు



బందనపూడిలో సీఎం పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ దేగల తిరుమలవేణి

మండల స్థాయి చెకుముకి పోటీలు



రాయవరంలో చెకుముకి సైన్స్ టాలెంట్ విజేతలతో ఉపాధ్యాయులు

రాయవరం: మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు గురువారం స్థానిక శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు పాఠశాల హెచ్‌ఎం వీఎస్ సునీత ఆధ్వర్యంలో బహుమతీ ప్రదానం చేశారు. ప్రథమ భాష్యం ఇంగ్లీష్ మీడియం, ద్వితీయ సాయితేజా విద్యానికేతన్, తృతీయ స్థానంలో వివేకానంద టాలెంట్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. జేవీవీ అధ్యక్షుడు ఎస్ఏ రహమాన్, ప్రధాన కార్యదర్శి కుక్కల శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి.లిల్లీ, డి.సుబ్బారావు, డి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి విజేతలకు బహుమతులు

కపిలేశ్వరపురం (మండపేట): మండపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం చెకుముకి సంబరాలు నిర్వహించారు. సైన్స్ విజ్ఞాన పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి గండి స్వామి ప్రసాద్, ప్రముఖులు బహుమతులను అందజేశారు. వేదిక మండపేట రూరల్, పట్టణ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని హెచ్‌ఎం రేలంగి నాగకుమార్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో పట్టణ విభాగం నుంచి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, ప్రైవేటు పాఠశాలల విభాగంలో అన్నపూర్ణ హైస్కూల్ ప్రథమ స్థానాన్ని పొందాయి. రూరల్ విభాగంలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఏడిద జెడ్పీ, ప్రైవేటు పాఠశాలల విభాగంలో ద్వారపూడి బాలమణికంఠ పాఠశాల ప్రథమ స్థానాలు పొందాయి.

కాజులూరులో..

కాజులూరు: వ్యవస్థలో రోజురోజుకీ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు మరింత అవగాహన పెంచుకోవాలని ఎంఈవో కె.వివేకానంద అన్నారు. గురువారం కాజులూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగంలో దుగ్గుదుర్రు పాఠశాలకు చెందిన తాతపూడి శ్రావ్య, జూనియర్ విభాగంలో తర్లంపూడి పాఠశాలకు చెందిన సీహెచ్ హర్షవర్ధన్, వి.వెంకటేశ్‌లు ప్రథమ స్థానం సాధించగా విజేతలకు జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి వి శ్రీరామారావు, కాజులూరు జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ ఎంవీ రమణ, కాజులూరు హైస్కూల్ హెచ్‌ఎం పంపన కృష్ణమూర్తిల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు భానుప్రకాశ్, గౌరవాధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో..

కె.గంగవరం: మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కె.గంగవరం జెడ్పీ హైస్కూల్‌లో చెకుముకి మండల కన్వీనర్ పీవీ బ్రహ్మానందం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మండలంలోని 11 హైస్కూల్స్ నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు జనవరి 7న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని బ్రహ్మానందం తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, తహసీల్దార్ టి.వైద్యనాథ్‌శర్మ, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, జేవీవీ మండల గౌరవాధ్యక్షుడు చిట్టూరి రామ్మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ భరతలక్ష్మి

రామచంద్రపురం: కుష్ఠు వ్యాధి లక్షణాలు వ్యాపించే విధానం గురించి తెలియజేసి పరీక్షలు నిర్వహించాలని, దీనిపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ భరతలక్ష్మి సూచించారు. పట్టణంలోని ఎన్జీవో హోంలో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కార్యక్రమం పై రామచంద్రపురం డివిజన్ పరిధిలోని 17 పీహెచ్‌సీలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కోనసీమ జిల్లాలో 72 మంది కుష్ఠు వ్యాధి సోకి మందులు వాడుతున్నారన్నారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంప్‌లో భాగంగా ఆశా వర్కర్లు మగ వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ స్పర్శ లేని మచ్చల కోసం, నరాలు ఇన్ఫెక్షన్ కోసం పరీక్ష చేయాలన్నారు. ఇంటింటి సర్వే ఈనెల 27వ తేదీ నుంచి జనవరి 12వ తేదీ వరకు నిర్వహించాలని తెలిపారు. సబ్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ లక్షణాలను బట్టి కేసులను వర్గీకరించి చికిత్సను అందించాలన్నారు. హైరిస్క్ ప్రాంతాలయిన ఇటుక బట్టీలు, కోళ్ల ఫారంలో కూడా సర్వే నిర్వహించాలని వ్యాధిగ్రస్తులకు ఎంసీఆర్ చెప్పులు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ సూపర్‌వైజర్ జి.కమల్ శేషు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లు ఎం.వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్లు మరియు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఆత్మీయ కలయిక

కె.గంగవరం: మండలంలోని మెరకపాలెంలో ప్రజాసేన అధ్యక్షుడు కాటే సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అంబేడ్కర్ వారసుల ఆత్మీయ కలయిక పేరుతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి దళితులు పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్, దేవరపల్లి శాంతికుమార్, ఇసుకపట్ల రఘుబాబు, జంగా బాబూరావు, చిక్కాల దొరబాబు, కాదా వెంకటరమణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ప్రసన్న విజయకుమార్, డీబీ లోక్, మాగాపు అమ్మిరాజు పాల్గొన్నారు.

సాధికారత సాధన దిశగా..

- సీఎం జగన్ సంక్షేమ పథకాలు సామాజిక ప్రగతికి ప్రతీక
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజల్లో పెరిగిన ఆదరణ
- నేటి మండపేట బస్సు యాత్రకు తరలివచ్చేందుకు సన్నద్ధం



మండపేటలో సభాస్థలి వద్ద చర్చిస్తున్న ఎమ్మెల్సీ తోట

కపిలేశ్వరపురం: పచ్చటి పొలాలు.. గోదావరి జడలుగా కాలువలు.. వ్యవసాయ క్షేత్రం శ్రామికులుగా కూలీలు.. నిటారు చెట్టును నేర్పుతో ఎక్కే కల్లుగీత కార్మికులు.. వెండి వెలుతురులో మెరిసే స్వర్ణకారులు, ఘల్లు ఘల్లుమనే గారడీ కళాపోషకులు దళితులు, కాలినడకకు మృదువైన చెప్పులు తయారుచేసే చర్మకారులు.. పెళ్లి బాజాల సందడిలో నాయీ బ్రాహ్మణులు.. దీపావళి కాంతి దివ్వెలు శాలివాహనులు.. జాతర జోరులో రంగురంగుల పతంగులను తయారు చేసే మైనారిటీ సోదరులు.. ఇలా గ్రామీణ, పట్టణ జీవనానికి పట్టుకొమ్మలుగా నిలిచే ప్రజా సమూహానికి చరిత్ర సలాం చేస్తుంది. కాలం మారిన నేపథ్యంలో వృత్తి తీరుతెన్నులు సైతం మారాయి. గతకాలపు జీవన విధానంలో ముద్రపడిన జాడలు తొలగకపోవడంతో నేటికీ పలు సామాజిక వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. వారికి సమాజంలో ఉన్నత స్థానాన్ని ఇచ్చే దిశగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. మండపేటలో నేడు సామాజిక సాధికార బస్సు యాత్ర సాగనున్న నేపథ్యంలో ఆయా సామాజిక వర్గీయుల మనోగతమిదీ..

దళితులను సారథుల్ని చేశారు



దళితులు అంటే పల్లకీ మోసేవారుగా గత పాలకులు భావించారు. జెండాలు మోయడమూ, నాయకులు చెప్పింది చేయడమూ మినహా ఏనాడూ విధానాల రూపకల్పనలో భాగస్వాములను చేయలేదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా దళితులను సారథులను చేశారు. నేను మండపేట పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్‌గా పని చేయడం గర్వంగా ఉంది.

– ముమ్మిడివరపు బాపిరాజు, కన్వీనర్, మండపేట పట్టణం, వైఎస్సార్ సీపీ

మైనారిటీల ఆత్మగౌరవాన్ని పెంచారు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనారిటీల ఆత్మగౌరవాన్ని పెంచారు. అన్ని రంగాల్లో మైనారిటీలకు గత ప్రభుత్వం కన్నా ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. క్షేత్ర స్థాయిలో మైనారిటీల ప్రయోజనార్థం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేయడం గర్వంగా ఉంది.

– షేక్ అలీఖాన్ బాబా, డైరెక్టర్, రాష్ట్ర షేక్ అండ్ షేక్ కార్పొరేషన్, మండపేట

సేవ చేసే భాగ్యం కల్పించారు



దళితుడినైన నేను లంక గ్రామవాసిని. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను తీసుకురావడంతో పేద, మధ్య తరగతి, దళిత, వెనుకబడిన తరగతుల ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని దళితులకు కల్పించారు. నేను కేదారిలంకలో వలంటీర్‌గా పని చేస్తున్నాను. వరదల సమయంలో నేను అందించిన సేవలకు ప్రశంసాపత్రాన్ని సైతం ఇచ్చారు.

– కె.రమేష్, వలంటీర్, కేదారిలంక

తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడతాం



పేద, మధ్య తరగతి ప్రజలకు ఇస్తున్న ఆర్థిక ప్రయోజనాల వల్లే ఈ రాష్ట్రం అప్పుల పాలైపోతుందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం. పేదల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గాలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిని చేకూర్చుతున్నారు. దానివల్లే రాష్ట్రం అప్పులపాలై పోతుందనేవారు, టీడీపీ హయాంలో ఇసుక దోపిడీ, రాజధాని అక్రమాలు లేకపోయి ఉంటే రాష్ట్రం అప్పుల పాలై ఉండేది కాదని అర్థం చేసుకోవాలి.

– పాలింగి కృష్ణకిశోర్, నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్, వైఎస్సార్ సీపీ, పడమర ఖండ్రిక

పట్టణ చరిత్రలో గొప్ప ఆవిష్కరణగా బస్సు యాత్ర



సామాజిక సాధికార బస్సు యాత్రకు మండపేట స్వాగతం పలుకుతుంది. పట్టణ చరిత్రలో ఇదొక ఘటనగా నిలుస్తుంది. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఐక్యంగా ముందుకు సాగుతున్న మహోన్నత ఘట్టం ఇది. కుల, మత, ప్రాంతాలకతీతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవడమే లక్ష్యంగా ఈ యాత్ర విజయవంతంగా సాగుతుంది.

– పతివాడ నూక దుర్గారాణి, చైర్‌పర్సన్, పురపాలక సంఘం, మండపేట

దళిత వృద్ధులకు కొడుకులా..



75 ఏళ్ల వయస్సులో వైకల్యంతో జీవితాన్ని గడుపుతున్నాను. కొడుకు చనిపోవడంతో బాధల్లో ఉన్న నాకు సీఎం జగన్ దేవుడయ్యాడు. ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారుజామున ఆరు గంటలకు వలంటీర్ ద్వారా రూ.3 వేలు వికలాంగ పింఛను ఇస్తున్నాడు. నాలాంటి ఎందరికో ఆధారమైన సీఎం జగన్ మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉంది.

– పైడిమల్ల ఎస్సయ్య, ఏడిద, మండపేట మండలం

సామాజిక ప్రగతికి సైన్స్ చోదకశక్తి



అంగరలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

కపిలేశ్వరపురం: సామాజికాభివృద్ధికి సైన్స్ చోదక శక్తిగా నిలుస్తుందని జన విజ్ఞాన వేదిక మండల కమిటీ కార్యదర్శి వాసంశెట్టి శ్రీనివాస్ అన్నారు. అంగర జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం చెకుముకి సైన్స్ వైజ్ఞానిక పరీక్ష నిర్వహించారు. మండలంలోని 8 ప్రభుత్వ, ఒక ప్రైవేటు పాఠశాల నుంచి 27 మంది విద్యార్థులు హాజరయ్యారు. అంగరలోని శ్రీరామకృష్ణా హైస్కూల్ విద్యార్థి ప్రథమ, టేకి జెడ్పీ విద్యార్థి ద్వితీయ, మాచర జెడ్పీ విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచారు. వారికి వేదిక అధ్యక్షులు పెద్దింశెట్టి లెనిన్‌బాబు, ఎంపీటీసీ అడ్డాల శ్రీనివాస్, పెద్దిరెడ్డి శేషారత్నం బహుమతులను అందజేశారు.

నిరుపేదకు ఆర్థిక సాయం

మలికిపురం: మండలంలోని గుడిమెళ్లంక చారిటబుల్ ట్రస్ట్ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. గురువారం ట్రస్ట్ సమావేశంలో చెల్లుబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అనారోగ్యంలో బాధపడుతున్న అమలాపురానికి చెందిన భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీహరిరాజు ఆత్మీయ బృందం, కట్టా బ్రదర్స్, మరియు గల్ఫ్ కుటుంబం సమకూర్చిన రూ.46 వేలను అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ చెల్లుబోయిన సత్యనారాయణ, కట్టా పూర్ణ సత్యనారాయణ, కడలి బాబూరావు, కడలి కృష్ణార్జునుడు, పెచ్చెట్టి ఏలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.